## సీఎం సహాయనిధి పేదలకు వరం



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జూన్ 19 : సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మల్దకల్ మండలం ఎల్కూర్‌కి చెందిన తిరుమలేశ్‌కు వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌వోసీని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యం బారిన పడితే వారికి మెరుగైన వైద్యం అందించడానికి సీఎం సహాయ నిధి ఎంతో చేయూత నిస్తున్నదని వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు హైదర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

మల్దకల్, జూన్ 19 : మండలంలోని నాగర్‌దొడ్డి మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తిమ్మప్ప అన్నకుమారుడు విజయ్‌చంద్ర అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని విజయ్‌చంద్ర భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, వైస్‌ఎంపీపీ పెద్ద వీరన్న, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సవారన్న, నాయకులు నర్సింహారెడ్డి, ఆంజనేయులు, మధు, కురుమన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాములోరి కల్యాణం

ఇటిక్యాల, జూన్19 : బీచుపల్లి క్షేత్రంలోని కోదండరామాలయంలో మంగళవారం పునర్వసు నక్షత్రమున రాములోరి కల్యాణ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ సురేందర్‌రాజు సోమవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేడు ఊరూరా విద్యా దినోత్సవం

అయిజ, జూన్ 19 : పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించాలని ఎంఈవో నర్సింహులు హెచ్‌ఎంలకు సూచించారు. ఉద యం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ, విద్యారంగంలో సాధించిన అభివృద్ధిపై ప్రదర్శన, జాతీయ పతాకావిష్కరణ, మన ఊరు– మన బడి కార్యక్రమంతో పనులు పూర్తి అయిన పాఠశాలలను ప్రారంభించాలన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఐఎఫ్‌పీ ప్యానల్స్ ప్రాంభోత్సవం, పీఎస్, యూపీఎస్ పాఠశాలల్లో గ్రంథాలయాలు ప్రారంభం, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీల విజేతలకు బహుమతుల ప్రదానంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించాలని ఆయన సూచించారు.

## ఇర్కిచేడులో వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపన

కేటీదొడ్డి, జూన్ 19 : మండలంలోని ఇర్కిచేడులో సోమవారం వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వాల్మీకి విగ్రహంతోపాటు బొడ్రాయి ప్రతిష్ఠించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వాల్మీకి బోయలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఓటరు నమోదు

మల్దకల్, జూన్ 19 : మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని సోమవారం బీఎల్‌వోల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలకేంద్రంలో సోమవారం కార్యక్రమాన్ని తాసీల్దార్ హరికృష్ణ, ఆర్‌ఐ రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 18ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి

ధరూరు, జూన్ 19 : 18 ఏండ్లు నిండిన యువతీ యువలకులు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వైస్‌ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని ర్యాలంపాడులో బీఎల్‌వోలు ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించగా వైస్‌ఎంపీపీ హాజరై ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రెమ్మ, పంచాయతీ కార్యదర్శి వసంత్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్ అంపన్న, నాయకులు దౌలన్న, తిమ్మప్ప, రంగారెడ్డి పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- ఘనంగా హరితోత్సవం
- హాజరైన జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి



అలంపూర్‌లో ప్రకృతి వనం ప్రారంభిస్తున్న అధికారులు

మేళ్లచెర్వులో మొక్క నాటిన ఎమ్మెల్యే బండ్ల

బలిగేరలో మొక్క నాటుతున్న జెడ్పీటీసీ బాసు శ్యామల

గద్వాల, జూన్ 19 : మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని మేళ్లచెర్వులో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల మనకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంతోపా టు ఆక్సిజన్ లభిస్తుదంన్నారు. ప్రతివార్డులో ఖాళీ స్థలంలో, ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పా రు. గ్రామాలకు వెళ్లే రహదారులు, వార్డుల్లో రోడ్ల వెంట ఇరుపక్కలా నీడను ఇచ్చే మొక్కలు నాటాలని సూ చించారు. శ్మశానవాటిక దగ్గర పూల మొక్కలు నాటాలన్నా రు. సీఎం కేసీఆర్ తెలంగాణను హరిత తెలంగాణ సాధించడంలో భాగంగా ప్రతి ఏడాది హరితహారం కార్యక్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొక్కలు నాటడం వల్ల అటవీశాతం పెరిగి వర్షాలు సమృద్ధిగా కురువడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు గోవిందు. కౌన్సిలర్లు మురళి, శ్రీనివాస్, నరహరిగౌడ్, కృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

### హరితహారం దేశానికే ఆదర్శం

ధరూరు, జూన్ 19 : హరితహారం కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మార్లబీడులో సర్పంచ్ సుజాత శ్రీరాములు ఆధ్వర్యంలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2015లో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మకమైన హరితహారం కార్యక్రమంతో గ్రామాలు, పట్టణాలు పచ్చగా పరఢవిల్లుతున్నాయని పేర్కొన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ ప్రజలకు పచ్చదనం, చెట్ల పెంపకంపై గతంలో ఎన్నో ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహించినా ఫలితమివ్వలేదన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారంతో గ్రామాలు పచ్చదనంతో కళకళాలాడుతున్నాయని వివరించారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి హరితహారం కార్యక్రమం పరిశీలించి మొక్కలపై శ్రద్ధ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ నజుమున్నిసా బేగం, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, జెడ్పీ సీఈవో ముసాయిదాబేగం, ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీరాములు, రాఘవేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఆంజనేయులు, కురుమన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ధరూర్ మండలంలోని బూరెడ్డిపల్లి, మాల్దొడ్డి, నెట్టెంపాడు, చింతరేవుల, పెద్దపాడు, పారుచర్ల, గుడ్డెందొడ్డి గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో హరితోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు.

### ప్రకృతివనం ప్రారంభం

అలంపూర్, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అలంపూర్ మున్సిపాలిటీలో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ప్రకృతి వనాన్ని(ట్రీ పార్కు) మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమా వెంకటేశ్, వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి, కమిషనర్ నిత్యానంద్, ఏఈవో అశోక్‌కుమర్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సుదర్శన్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, దేవరాజ్, ఇంతియాజ్‌అలీ, రాజశేఖర్, నారాయణ, మద్దిలేటి పాల్గొన్నారు. మండలంలోని లింగనాయిలో సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాల వద్ద మహిళలు ముగ్గులు వేయడంతోపాటు పార్కుకు తోరణాలు కట్టి అందంగా అలంకరించారు. అనంతరం ఎంపీవో చంద్రకళ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ రంజాబీ, ఏపీఎం పారిజాత, సీసీ సునందతోపాటు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, జూన్19: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని కొత్తపల్లి, పూడూరు, అనంతపురం, ఈడిగోనిపల్లి, కొండపల్లి, మదనపల్లి, వీరాపురం, బీరెల్లి, కాకులారం తదితర గ్రామాల్లో హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామస్తులతో కలిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఏపీవో శివజ్యోతి, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి,గోపాల్, మహేశ్వరమ్మ, జయమ్మ, స్వప్న, హారిక, సునీతతోపాటు పంచాయతీ కార్యదర్శులు భారతి, గీతామాధురి తదితరులు పాల్గొన్నారు.

### అయిజలో..

అయిజ/అయిజ రూరల్, జూన్ 19 : పల్లెలు, పట్టణాలు పచ్చదనంతో పరిఢవిల్లుతున్నాయని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. సోమవారం అయిజ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ హరితోత్సవం ఊరూరా ఘనంగా నిర్వహించారు. అయిజ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ దేవన్న ఆధ్వర్యంలో పార్కుల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సయ్య, ఏఈ గోపాల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని సర్పంచ్ సుజాత పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలం లోని సంకాపురం మొక్కలు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరేశ్, టెక్నికల్ అసిస్టెంట్ అశోక్, సీనియర్ మేట్ నాగరాజు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### కేటీదొడ్డిలో..

కేటీదొడ్డి, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భా గంగా హరితోత్సవం నిర్వహించుకోవడం గౌరవంగా ఉంద ని ఎంపీపీ మనోరమ అన్నారు. సోమవారం మండలంలో ని వివిధ గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మండలకేంద్రంలో జెడ్పీటీసీతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పల్లెల్లో మొక్కలు నాటుకొని కాపాడుకున్నాందుకు ఈ రోజు పండుగ చేసుకుంటున్నామన్నారు. పచ్చని చెట్లతో గ్రామాలు కళకళలాడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, ఎంపీడీవో అజీర్ మొహిద్దీన్, ఎంపీవో సయ్యద్‌ఖాన్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, సర్పంచులు ఆంజనేయులు, పావని, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### మల్దకల్‌లో..

మల్దకల్, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో హరితహారంలో భాగంగా సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ రాజారెడ్డి హాజరై భక్తిమార్గంలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో సర్పంచ్ యాకోబు, వైస్‌ఎంపీపీ పెద్ద వీరన్న, రైతుబంధు సమితి అధ్యక్షుడు మ ధుసూదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటన్న, ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాదరావు, ఎంపీటీసీ జమ య్మ, నర్సింహులు, ఎంపీడీవో కృష్ణయ్య, ఏపీవో స్వామి, కార్యదర్శి మహబూబ్‌బీ, బీఆర్‌ఎస్ నాయకులు నాయికి మధు, ఉప్పరి నారాయణ, పరశురాముడు, ప్రభాకర్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

### వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, జూన్ 19 : మండలంలోని బుడమొర్సులో సోమవారం ఎంపీడీవో రవీంద్ర ఆధ్వర్యంలో హరితోత్సవం నిర్వహించి గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. అదే విధంగా మండలంలోని రామాపురం, కొంకల, జిల్లెడు దిన్నె గ్రామాల్లోనూ గ్రామస్తులు మొక్కలు నాటారు. కార్య క్రమంలో బుడమొర్సు సర్పంచ్ తిమ్మప్ప, ఎంపీవో తిరుపతన్న, ఏపీవో విజయలలితతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. శాంతినగర్‌లో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కరుణ, ఎంఈవో నర్సింహులు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సుజాతతోపాటు ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఉండవెల్లిలో..

ఉండవెల్లి, జూన్ 19 : మండలంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మలత, సర్పంచ్ రేఖావెంకట్‌గౌడ్ విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మానవపాడులో..

మానవపాడు, జూన్ 19 : ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని ఎంపీడీవో రమణారావు సూచించారు. సోమవారం మండంలోని కొర్విపాడులో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులతో కలిసి బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఎం కోటేశ్వరి, ఏపీవో లాలునాయక్, బీఆర్‌ఎస్ నాయకుడు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గట్టులో..

గట్టు, జూన్ 19 : మొక్కలు నాటి పచ్చదనాన్ని సంరక్షించాలని జెడ్పీటీసీ బాసు శ్యామల పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బలిగేర శివారులోని అటవీ ప్రాంతంలో సోమవారం నిర్వహించిన హరితహారంలో ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోవిందమ్మ, బలిగేర సర్పంచ్ బాసు హనుమంతు, ఎంపీటీసీ రూపవతి, ఎంపీడీవో చెన్నయ్య, అటవీశాఖాధికారి రాఘవేంద్ర, ఏపీవో రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మల్దకల్ భక్తిమార్గ్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ



అయిజలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్